క్లుప్తంగా

విద్యార్థులకు కంపాస్‌లు, పెన్నులు పంపిణీ



కంపాస్‌లు పంపిణీ చేస్తున్న దాతలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం గ్రామానికి చెందిన దిశ సేవా సంస్థ అధ్యక్షుడు గొల్లబోయిన అంబేద్కర్ తన తల్లి పుష్పలత జ్ఞాపకార్థం గ్రామంలోని కంపాస్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ పీఈటీ గొల్లబోయిన అక్కులు, హెచ్‌ఎం ఎస్.సుధాకర్, బెంజ్‌మెన్, దీవెనమ్మ, ప్రొఫెసర్ అనురాధ, విజయ్, కరుణకుమార్ పాల్గొన్నారు.

జాబ్‌కార్డుకు ఆధార్ లింకు చేయించుకోవాలి

సూర్యాపేట రూరల్ : ఉపాధిహామీ పథకంలో పనిచేసే కూలీలు జాబ్‌కార్డుకు ఆధార్ లింకు చేయించుకోవాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలో ఉపాధి కూలీలకు ఆధార్ లింకు 90శాతం పూర్తయిందని, ఇంకా మిగిలిన 10శాతం పూర్తి చేయాలన్నారు. గ్రామపంచాయతీల్లో ప్రతిరోజు 20మంది కూలీలకు పని కల్పించాలన్నారు. అదే విధంగా 2022–23గాను పన్నులు అన్ని గ్రామపంచాయతీల్లో 100శాతం పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ పరాంకుశరావు, ఏపీఓ వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు



గుర్తింపు కార్డులు అందజేస్తున్న చొక్కయ్య

పెన్‌పహాడ్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శి బంటు చొక్కయ్యగౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ట్రాక్టర్ డ్రైవర్లకు గుర్తింపు కార్డులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.. కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాల్సిన ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేసి కార్పొరేట్ శక్తులకు సహకరిస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, శెనగాని రాంబాబుగౌడ్, ఎరెడ్ల జగదీశ్‌రెడ్డి, సైదులు, కృష్ణ, లింగయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

ఆలయ తలుపులకు ఇత్తడి తొడుగు



తలుపులకు ఏర్పాటు చేసిన ఇత్తడి తొడుగు

అర్వపల్లి : మండల కేంద్రంలోని యోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయ గర్భగుడి తలుపులకు ఇత్తడి తొడుగును బుధవారం ఏర్పాటు చేశారు. జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మొరిశెట్టి కృష్ణమూర్తి తన భార్య సావిత్రమ్మ జ్ఞాపకార్థం ఇత్తడి తొడుగును చేయించారు. ఈ సందర్భంగా దాత కృష్ణమూర్తికి దేవాలయ పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆలయం చుట్టూ ఏర్పాటు చేస్తున్న గ్రిల్స్, డోర్లకు కూడా దాతలు సహకరించాలని కోరారు.

5న మండల సర్వసభ్య సమావేశం

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఈనెల 5న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఉమేష్‌చారి బుధవారం తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న పోలీస్ సిబ్బంది

నాగారం : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్‌ఐ జి.ముత్తయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. ఆన్‌లైన్ లాటరీలు, బహుమతులు గెలిచారని వచ్చే ఫోన్‌కాల్‌లను ప్రజలు నమ్మవద్దని సూచించారు. అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్‌కాల్స్ వస్తే 100కు డైల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ వెంకటరాములు, సిబ్బంది నాగార్జున, చైతన్య, ఎల్లయ్య, శ్రీనివాస్, రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సర్కార్ బడిలో సకల వసతులు

చివ్వెంల(సూర్యాపేట) : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల. ఒకప్పుడు శిథిలావస్థకు చేరి వర్షం వస్తే కురిసేది. ఇక్కడ వసతులలేవితో ఇటు విద్యార్థులు, అటు ఉపాధ్యాయులు ఇబ్బందులు పడు వారు. కానీ ఇప్పుడు ఈ పాఠశాల మన ఊరు మన బడి కార్యక్రమంతో అభివృద్ధి చెందింది. అనేక వసతుల సమకూరి రూపురేఖలే మారిపోయాయి. మన ఊరు మన బడి కింద మొదటి విడతగా ఈ స్కూల్‌ను ఎంపిక చేశారు. రూ.18లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టారు. రూ. 1.46 లక్షలతో తాగునీటి సరఫరా, రూ.2.11 లక్షల తో విద్యుత్ సౌకర్యం, రూ.3 లక్షలతో మరమ్మతులు, రూ.3.40 లక్షలతో కిచెన్ షెడ్, రూ.4 లక్షలతో బాలికల మరుగుదొడ్లు, రూ.3.50 లక్షలతో బాలుర మూత్రశాలలు, రూ.60 వేలతో ప్రహరీ నిర్మించారు. మొత్తం 12 రకాల పనులు చేపట్టి కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దారు.



మన ఊరు-మనబడి కార్యక్రమం తర్వాత మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల

పాఠశాలలో అన్ని వసతులు ఏర్పాటు చేశారు



మా పాఠశాలలో అన్ని వసతులు ఏర్పాటు చేశారు. మరుగుదొడ్లు, మూత్ర శాలలు, తరగదుల్లో బెంచీలు, ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. గతంలో తాగునీటికి, మరుగుదొడ్లకు వెళ్లాలంటే ఇంటికి వెళ్లి వచ్చేవాళ్లం. తరగతి గదులు శిథిలావస్థకు చేరి భయాందోళనకు గురయ్యాం. ప్రస్తుతం అన్ని సమస్యలు పరిష్కారించారు.

– చైత్ర, 4వ తరగతి, చివ్వెంల

ఆధునికంగా తీర్చిదిద్దారు



పదిసంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్యలు రెండు నెలల్లో మన ఊరు–మనబడి కార్యక్రమం ద్వారా పరిష్కారం అయ్యాయి. గతంతో వంట గది లేక వర్షంలో మధ్యాహ్న భోజనం వండేవారు. గదులు శిథిలావస్థకు చేరి కురిసేవి. మరుగు దొడ్లు, తాగునీరు లేదు, ప్రహరీ లేక ఇబ్బందులు పడేవాళ్లం, బెంచీలు లేక విద్యార్థులు కింద కూర్చునే వారు. ఇప్పుడు అన్ని వసతులతో స్కూల్‌ను తీర్చిదిద్దారు. తరగదుల్లో బెంచీలు, గోడలకు రంగులు, విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు ఏర్పాటు, బాలబాలికలకు వేరువేరుగా మూత్రశాలల ఏర్పాటు, తాగునీటి కోసం వాటర్ ట్యాంకుల నిర్మాణం, నల్లాల ఏర్పాటు చేశారు.

– తీకుల్ల సాయిరెడ్డి, హెచ్‌ఎం, ప్రాథమిక పాఠశాల చివ్వెంల

ఆశ, నిరాశల బడ్జెట్



కోవిడ్ అనంతరం ప్రపంచం ఆర్థిక మాంద్యంలో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ ఆశ, నిరాశల సమతూకంగా ఉంది. బడ్జెట్‌లో చాలా అంశాలు ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారకుండా చాలా జాగ్రత్తలు తీసుకున్నట్లుగా కనపడింది. దేశ పారిశ్రామిక ఉత్పాదక వృద్ధిరేట్లు పెంచే చర్యలు చాలానే ఉన్నాయి, మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి ప్రజలకు ప్రత్యక్షంగా ఎలాంటి ప్రయోజనం కల్పించలేదు. పేదవారు ఉపయోగించే ట్రాన్స్‌పోర్టు, పెట్రోల్, డీజిల్‌లపై రాయితీలు లభించలేదని, నెలకు రూ.1లక్షా 25 వేలకోట్ల జీఎస్టీ వసూలు అవుతున్నా కేంద్రం నుంచి రాష్ట్రాలకు ఇవ్వాల్సిన వాటా అదనంగా పెంచలేదు. ఆదాయపన్ను పరిమితి రూ.7లక్షలకు పెంచడం, ట్యాక్స్‌స్లాబ్ తగ్గించడం వేతన జీవులకు, చిరు వ్యాపారస్తులకు ఎంతో ఊరట కలిగిస్తుంది. ఎన్నికల సంవత్సరంలో ఎన్నో ఆశలు పెట్టుకున్న మధ్య, కింద తరగతి ప్రజలకు ఎలాంటి తాయిలాలు లేకుండానే.. దేశ ఆర్థిక పరిస్థితి మరింత దిగజారకుండా తీసుకున్న పలు చర్యలు బాగున్నాయి.

– పెద్దిరెడ్డి గణేష్, సుధా బ్యాంక్ ఎండీ

అన్ని వర్గాలకు నిరాశే..



ఆర్భాటంగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో గ్రామీణ ఉపాధి హామీ, ఆహార సబ్సిడీ, రైతులకు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీలపైన భారీ ఎత్తున కోత విధించడం గ్రామీణ ప్రాంత పేదల నోట్లో మట్టి కొట్టినట్లే. గ్రామీణ ప్రాంత ప్రజల ప్రయోజనాలను కార్పొరేట్ బహుళ జాతి సంస్థలకు తాకట్టు పెట్టే పద్ధతిలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి. పెట్రోల్, డీజిల్‌పై ఎలాంటి రాయితీ లభించలేదు.

– మట్టిపల్లి సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి

హక్కులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం



మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం

తిరుమలగిరి (తుంగతుర్తి) : అసంఘటిత రంగ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించడంలో కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యాయని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం ఆరోపించారు. బుధవారం పట్టణంలో కార్మికుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలో రామోజీ అధ్యక్షతన నిర్వహించిన సంఘం జిల్లా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అసంఘటిత రంగ కార్మికులు ఆటో, భవన నిర్మాణ, హమాలీ కార్మికులకు కార్మిక చట్టాలను వర్తింపజేయాలని, శ్రమకు తగిన ఫలితం వచ్చే వరకు పోరాడాలని ఆయన కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు కారుచౌకగా అమ్మేస్తూ ప్రజల ఆస్తులను దోచి పెడుతున్నారని విమర్శించారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా జిల్లా కన్వీనర్ కొత్తపల్లి శివకుమార్, జి.రామయ్య, రేణుక, అఖిల్‌కుమార్, సింహాద్రి, అంజమ్మ, కరుణాకర్, పరశురామ్, వీరబాబు, కొండమ్మ, చంద్రకళ, విజయమ్మ, నర్సన్న, దుర్గన్న, లక్ష్మి, రాములు, హుస్సేన్ పాల్గొన్నారు.

అదనపు చార్జీల వసూళ్లను విరమించుకోవాలి



సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

ఆత్మకూర్–ఎస్ : ప్రభుత్వం పరోక్షంగా ఏసీడీ చార్జీల పేరుతో విద్యుత్ సంస్థలను అడ్డంపెట్టుకొని ప్రజల నుంచి అదనంగా బిల్లులు వసూలు చేయాలని చూస్తుందని, ప్రభుత్వం వెంటనే ఏసీడీ బిల్లులను వెనక్కి తీసుకోవాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి కునుకుంట్ల సైదులు అన్నారు. ప్రభుత్వం వసూలు చేస్తున్న ఏసీడీ బిల్లులకు వ్యతిరేకంగా బుధవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయానికి 24గంటల విద్యుత్ అందిస్తామన్న ప్రభుత్వం ఇటీవల కోతలు పెట్టడంతో రోజుకు వ్యవసాయానికి 10గంటల కరెంటు మాత్రమే అందుతుందని, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అలుగుబెల్లి వెంకటరెడ్డి, అరుణోదయ జిల్లా నాయకులు సంజీవ, ఏఐకేఎంఎస్ మండల నాయకులు డేగల వెంకటకృష్ణ, ఉమేష్, సుధాకర్‌రెడ్డి, నాగయ్య, శ్రీను, చంద్రు, వెంకన్న, లింగయ్య, రమేష్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాగయ్య

ఆత్మకూర్–ఎస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై యువత ఉద్యమించాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్గొండ నాగయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఏపూరులో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీలు మరిచి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నాయన్నారు. ఈనెల 4న మండలంలోని బొప్పారంలో జరిగే సంఘం మండల మహాసభలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి దామర శ్రీను, గుండెబోయిన రాజు, రమేష్ తదితరులు ఉన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

తుంగతుర్తి : మండల పరిధిలోని గొట్టిపర్తి జెడ్పీహెచ్‌ఎస్‌లో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం షేక్.ఉమర్, ఉపాధ్యాయులు ఆర్.విజయ, మంజుల, ఫజల్‌అబ్బాఖాన్, భానుప్రియ, మంగు, రాజు, లింగయ్య, కిరణ్, మమత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఆర్‌కు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నూతనకల్ : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని హైదరాబాద్‌లో బుధవారం కలిసి పరామర్శించారు. ఇటీవల ఆయన మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకోగా వారు పరామర్శించి పుష్పగుచ్ఛం అందజేసినట్లు తెలిపారు. పరామర్శించిన వారిలో సర్పంచ్‌లు గుర్రం సత్యనారాయణగౌడ్, మరాటి రామస్వామి, బొబ్బిలి నర్సమ్మ, లింగాల రామచంద్రు, బొబ్బిలి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి దామోదర్‌రెడ్డిని పరామర్శించి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



పెన్‌పహాడ్ : కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న అధికారి వెంకటరమణ

సూర్యాపేట రూరల్ : రాష్ట్రంలోని పేద ప్రజలకు మెరుగైన కంటి వైద్యాన్ని అందించడానికే తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమం చేపట్టారని అందరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్యయాదవ్ అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని 13వార్డు గాంధీనగర్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 18సంవత్సరాల నుంచి వృద్ధులకు కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ఆయన కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వట్టే రేణుక, నాయకులు షేక్ రఫీ, జానునాయక్, కోటేష్, విజయ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని అనంతారంలో కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కంటి సమస్యలతో ఎవరు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామగ్రామాన కంటి వెలుగు శిబిరాలను నిర్వహిస్తుందన్నారు. 18ఏళ్లు నిండిన వారందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరందాములు, పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, కట్ల నాగార్జున, దంతాల వెంకన్న, పాదిల నాగార్జున, మల్లారెడ్డి, చిన్ని, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమం పరిశీలన

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో జరుగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటి సమస్యలున్న ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకొని అవసరమైన వారు మందులు, అద్దాలు వాడాలని సూచించారు. జిల్లాలో కంటి వెలుగు పరీక్షల కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ చినపాక మణిరత్నం, సీహెచ్‌ఓ ఎల్.చరణ్, ఆప్తమాలజిస్ట్ ఎ.వేణు, ఏఎన్‌ఎంలు సైదమ్మ, శకుంతల పాల్గొన్నారు.

అల్పాహారం అందించడం అభినందనీయం



ఆత్మకూర్–ఎస్ : అల్పాహారం అందిస్తున్న ఎంఈఓ, ఎస్‌ఐ



నాగారం : ఫణిగిరిలో విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్న సర్పంచ్ నర్సింహారావు

ఆత్మకూర్–ఎస్ : మండలంలోని కోటపహాడ్ ప్రభుత్వ పాఠశాల పదోతరగతి విద్యార్థులకు ఎస్‌వీఎస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అధినేత శ్రీనాథ్ సహకారంతో అల్పాహారం అందించడం అభినందనీయమని మండల విద్యాధికారి పి.ధారాసింగ్ అన్నారు. బుధవారం దాత అందించిన అల్పాహారాన్ని ఎంఈఓ ఎస్‌ఐ యాదవేందర్‌రెడ్డితో కలిసి విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. పదోతరగతి వార్షిక పరీక్షల సందర్భంగా విద్యార్థులకు విద్యాశాఖ అదనపు తరగతులు నిర్వహిస్తుందన్నారు. మండల వ్యాప్తంగా దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు అల్పాహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పుల్లయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ వెంకన్న, సతీష్, ఉపాధ్యాయులు అజ్మీన్నీసా, రమాకాంత్, గోపిరెడ్డి, శంకర్, లింగయ్య తదితరులు ఉన్నారు.

నాగారం : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దాతలు అందిస్తున్న అల్పాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గట్టు నర్సింహారావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఫణిగిరి జెడ్పీహెచ్‌ఎస్‌లో దాతలు కసిరెడ్డి నర్సింహారెడ్డి, అశోక్‌రెడ్డి తన తండ్రి కసిరెడ్డి లక్ష్మీనర్సింహారెడ్డి జ్ఞాపకార్థం పదోతరగతి విద్యార్థులు అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎర్ర నరేష్, ఎస్‌ఎంసీ చైర్మన్ అందె జాన్‌ప్రసాద్, హెచ్‌ఎం నారాయణ, ఉపాధ్యాయులు రమేష్, మధుసూదన్‌రెడ్డి, కృష్ణమూర్తి, హేమమాలిని, నలిని, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల విడుదల



అర్వపల్లి : కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

అర్వపల్లి : హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 11న జరిగే బహుజన పొలిటికల్ సెంటర్ ఆవిర్భావ సదస్సును జయప్రదం చేయాలని బహుజన పొలిటికల్ సెంటర్ జిల్లా కోఆర్డినేటర్ నారబోయిన వెంకట్‌యాదవ్, బీసీపీ జిల్లా కార్యదర్శి చామకూరి నర్సయ్య, ఎంసీపీఐయూ నియోజకవర్గ కన్వీనర్ ఈదురు వీరపాపయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో గంగారాం, సదానందం, మల్లయ్య, వెంకన్న, ప్రసాద్ పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : హైదరాబాద్‌లో ఈనెల 11న జరిగే బహుజన పొలిటికల్ సెంటర్ ఆవిర్భావ సదస్సును విజయవంతం చేయాలని బహుజన పొలిటికల్ సెంటర్ జిల్లా కోఆర్డినేటర్ నారబోయిన వెంకట్‌యాదవ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో దళిత బహుజన రాజ్యం సాధించుకునేందుకు మేధావులంతా ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో బహుజన కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి చామకూరి నర్సయ్య, ఎండీ.అబ్బాస్, రఫీ, కొమురన్న, లింగస్వామి, వెంకన్న, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సంక్షేమ పథకాలపై అవగాహన

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతుందని బీఆర్ఎస్ కార్మిక విభాగం నియోజకవర్గ బాధ్యుడు గొడిచర్ల సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కార్మికులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం కార్మికులకు లేబర్ ఇన్సురెన్స్ కార్డు, డ్రైవర్లకు ప్రమాదబీమా పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక యూనియన్ అధ్యక్షుడు శ్రీను, ప్రధాన కార్యదర్శి వెంకన్న, వీరు నాయక్, మల్లేపాక రాములు, గడ్డం శ్రీరాములు, రాజేష్, ఈరన్న, రామచంద్రు పాల్గొన్నారు.

కోడి సైదులుకు సన్మానం

సూర్యాపేట : మున్సిపాలిటీలోని 2వవార్డు కోమటికుంటలో బుధవారం కుర్ర నర్సయ్య యాదవ్ ఆధ్వర్యంలో పెద్దగట్టు ఆలయ చైర్మన్ కోడి సైదులును సన్మానించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో మంత్రి జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దగట్టు ఆలయం అభివృద్ధికి జరిగిందన్నారు. పెద్దగట్టు జాతరకు గ్రామంలోని యాదవులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జటంగి వెంకటేశ్వర్లు, కాసం శ్రీను, గ్రామ పెద్దగొల్ల, సైదులు, వెంకన్న, సతీష్, రమేష్, గ్రామప్రజలు పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

అర్వపల్లి : మండల కేంద్రంలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం విఖనోమహర్షి విశేషఅర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఈఓ వై.శ్రీనివాస్‌రెడ్డి, బైరబోయిన రామలింగయ్య, కనుకు శ్రీనివాస్, ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, ప్రభు, నరేష్, కోటమర్తి మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.

బీటీరోడ్డు నిర్మించాలి

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని చీదెళ్ల గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించాలని సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు చినపంగి నర్సయ్య డిమాండ్ చేశారు. బుధవారం గ్రామంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. మండలంలో చీదెళ్ల నుంచి మునగాల మండలం మాధవరం గ్రామానికి వెళ్లే రోడ్డుకు బీటీ వేసి ప్రయాణికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, రాములు, గోపాల్‌రెడి పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పెన్‌పహాడ్ : పశుసంపద సంరక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి యర్రంశెట్టి కిరణ్‌కుమార్ కోరారు. బుధవారం మండల పరిధిలోని నాగులపహాడ్‌లో నిర్వహించిన పశువైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పశువుల్లో గర్భకోశ వ్యాధి నివారణ కోసం ప్రభుత్వం వైద్యశిబిరాలు నిర్వహించి ఉచితంగా టీకాలు అందిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రాయిలి లక్ష్మీశ్రీనివాస్, వైద్యాధికారులు జయసుధ, శ్రీకాంత్, వీఎల్‌ఓ శ్రీనివాస్‌రెడ్డి, గోపాలమిత్రలు వెంకన్న, జుబేర్, సంతు, జానకిరాములు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

దయాకర్‌రెడ్డికి పరామర్శ

భానుపురి (సూర్యాపేట) : ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు నంద్యాల దయాకర్‌రెడ్డిని బుధవారం ఆ సంఘం నాయకులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా నాయకుడు దుర్గం ప్రభాకర్, ఇరుగు శాంసన్, చార్లెట్ హోం వ్యవస్థాపకులు డేవిడ్‌రాజు, పోకల అశోక్, జలగం జేమ్స్, టి.కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

తపాలా బీమా పాలసీ తీసుకోవాలి

తుంగతుర్తి : అర్హులైన ప్రతిఒక్కరూ తపాలా బీమా పాలసీ తీసుకోవాలని జిల్లా ఈస్ట్ సబ్ డివిజన్ అధికారి గొని సురేష్‌గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తపాలా కార్యాలయంలో తపాలా బీమా దినోత్సవం సందర్భంగా బీమాపై ప్రజలకు అవగాహన కల్పించారు. తపాలా జీవిత బీమా తక్కువ ప్రీమియంతో, ఎక్కువ బోనస్ ఇచ్చే ఏకైక పాలసీ అన్నారు. అర్హత కలిగిన ప్రతిఒక్కరూ జీవిత బీమా పాలసీని తీసుకొని బీమా సౌకర్యాన్ని పొందాలన్నారు. ఆయనతో పాటు పోస్టల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

నూతనకల్ : మండల పరిధిలోని తాళ్లసింగారంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామకమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా పల్సా లింగయ్య, ఉపాధ్యక్షులుగా జటంగి బుచ్చిబాబు, రాజలింగం, ప్రధాన కార్యదర్శిగా మరికంటి అయోధ్య, కోశాధికారిగా ముషం వీరస్వామి, సహాయ కార్యదర్శులుగా జటంగి వెంకన్న, వల్లమళ్ల హిర్మయ్య, ఎల్లెంల వెంకన్నతో పాటు మరికొంత మందిని ఎన్నుకున్నట్లు సుధాకర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తండు రేణుకశ్రీనివాస్‌గౌడ్, మద్రు ప్రసాద్‌రావు, తండు సత్యనారాయణగౌడ్, పన్నాల ఆశిరెడ్డి, తుంగతుర్తి విద్యాసాగర్‌రావు, గణేష్ పాల్గొన్నారు.

వాయుకాలుష్యం నిర్మూలనకే ఎలక్ట్రిక్ వాహనాలు

అర్వపల్లి : వాయుకాలుష్యం నిర్మూలనకు ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ (విద్యుత్) వాహనాల షోరూంను బుధవారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఏడీఎంఎస్ కంపెనీ ఇండియా కోర్ కమిటీ సభ్యుడు గార్లపాటి వీరారెడ్డి, గోళ్ల వెంకన్న, జ్యోతి, కుదురుపాక ఉదయ్, కె.గోపి, ఎల్లంరాజు, నున్న అంజయ్య, వీరయ్య, వీరారెడ్డి, శ్రీను, నారాయణ, వెంకటేష్, సైదులు పాల్గొన్నారు.

ప్రజలను తప్పదోవ పట్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న విశారదన్

మద్దిరాల : మన ఊరు–మన బడి పేరుతో కోట్ల రూపాయలను దుర్వినియోగం చేస్తూ ప్రకటనలకు మాత్రమే పరిమితమై రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను తప్పదోవపట్టిస్తుందని డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ అన్నారు. బుధవారం మండలంలోని గోరెంట్ల, పోలుమల్ల గ్రామానికి చేరుకున్న పాదయాత్ర 10వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా డీఎస్పీ శిలాఫలకం, జెండా దిమ్మెలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ బడుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలైన నిరుపేద బిడ్డలు మాత్రమే చదువుతున్నారని, రాష్ట్ర ఎమ్మెల్యేల, ఎంపీల, మంత్రుల, ముఖ్యమంత్రుల పిల్లలు మాత్రం కార్పొరేట్ పాఠశాలలో చదువుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో పాదయాత్ర ఇన్‌చార్జ్ లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, కె.శ్రీనివాస్, బాలు, రాము, భాస్కర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.